నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

సోమవారం 9 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 9, 2023 | MAHABUBABAD | పేజీలు PAGES : 12



తొర్రూరు పట్టణంలోని పాలకేంద్రం పక్కన సభాస్థలిని పరిశీలించి కార్యకర్తలు, నాయకులకు సూచనలు చేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

- మధ్య పేజీలో



తొర్రూరు పట్టణంలో ముస్తాబవుతున్న బహిరంగ సభ వేదిక



# ప్రగతి పండుగకు సర్వం సిద్ధం

ప్రారంభోత్సవాలకు నేడు మంత్రి కేటీఆర్ రాక

- పరకాలలో, భూపాలపల్లి, తొర్రూరు, కొడకండ్లలో విస్తృత పర్యటన
- నాలుగు జిల్లాల్లో రూ.383 కోట్లతో అభివృద్ధి పనులు
- భూపాలపల్లిలో సిద్ధమైన సమీకృత కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం
- 1100మందికి దళితబంధు, 416 డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, 4,500 మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ పంపిణీకి ఏర్పాట్లు
- పరకాలలో మిషన్ భగీరథ, మున్సిపల్, ఆర్డీవో, తహసీల్ కార్యాలయాలు ముస్తాబు
- తొర్రూరులో రూ.90 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం
- కొడకండ్ల మినీ టెక్స్‌టైల్ పార్క్‌కు శంకుస్థాపన
- మూడు చోట్ల బహిరంగ సభల్లో పాల్గొననున్న రామన్న
- ఆయాచోట్ల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి
- సభలను విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపు

ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ పర్యటనకు సర్వం సిద్ధమైంది. నాలుగు జిల్లాల్లో రూ.383 కోట్లతో పూర్తయిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి సోమవారం రామన్న రానుండగా పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అధికారయంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. తొలుత జయశంకర్ భూపాలపల్లిలో రూ.116కోట్లతో అత్యాధునిక హంగులతో సిద్ధమైన సమీకృత కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం 1100మందికి దళితబంధు, 416మందికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, 4,500మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ పంపిణీ చేసి నియోజకవర్గ లబ్ధిదారులతో సభలో పాల్గొంటారు. ఆ తర్వాత పరకాల చేరుకొని రూ.114.65 కోట్లతో మున్సిపల్, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలు, మిషన్ భగీరథ ఓఆర్‌హెచ్‌ఎస్ ట్యాంకులు, ఇంటర్నల్ పైప్‌లైన్స్ ప్రారంభోత్సవంతో పాటు పలు శంకుస్థాపనలు చేసి బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం తొర్రూరులో రూ.90.92కోట్లతో మున్సిపల్ ఆఫీస్, మినీ ట్యాంక్‌బండ్ సహా పలు పనులకు శంకుస్థాపన చేసి పాల కేంద్రం సమీపంలో బహిరంగ సభలో ప్రసంగిస్తారు. చివరగా కొడకండ్లకు వెళ్లి మినీ టెక్స్‌టైల్ పార్కు నిర్మాణానికి శ్రీకారం చుడతారు. ఈ మేరకు ఆయాచోట్ల ఏర్పాట్లను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి పరిశీలించి కేటీఆర్ సభలను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.




*- జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ)/తొర్రూరు/పరకాల*

# కాంగ్రెస్ బ్రోకర్ మాటలు నమ్మొద్దు

- డబ్బు సంచులతో వచ్చి ఉపన్యాసాలు దంచిపోతారు..
- వాళ్లు పాలనలో ఉన్న రాష్ట్రాల్లో చేయని పనులను తెలంగాణలో చేస్తామంటే నమ్మాలా?
- సీఎం కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష
- బొమ్మనబోయిన రాజేందర్‌కు త్వరలోనే మంచి గుర్తింపు
- యాదవ సింహ గర్జన సభలో మంత్రి దయాకర్‌రావు

2



తొర్రూరులో యాదవ సింహగర్జన ర్యాలీలో మంత్రి దయాకర్‌రావుకు గజమాలను వేస్తున్న యాదవులు

# సీఎం కేసీఆర్ పాలనలో ఇంటింటికీ సంక్షేమం

- ఐటీ కంపెనీల స్థాపనతో యువతకు ఉద్యోగాలు
- పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్
- బీటీ రోడ్ల పనులు ప్రారంభం



8లో

కేసముద్రం: తాళ్లపూసపల్లిలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్